విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తున్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కు నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

8-4-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 09

సంచిక: 210

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

# విజయన్, మోడీ మంచి మిత్రులు

### రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

### కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది

### ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు



**తిరువనంతపురం, ప్రభాత సూర్య :** కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్..


# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

### 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

### ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

### ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

7లో




# గడువుకు ముందే దాడులు

### ఖర్గ్ ద్వీపంపై బాంబులు

### చూస్తూ ఊరుకోమని ఇరాన్ హెచ్చరిక

**వాషింగ్టన్,ప్రభాత సూర్య :** పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత చేదాటుతున్నాయి. ట్రంప్ హెచ్చరించినట్లుగానే గడువుకు ముందే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టాయి. విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జ్‌లు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. ఇరాన్‌లోని ఖర్గ్ ద్వీపంపై కూడా అమెరికా క్షిపణి దాడులు చేసింది. అలాగే కరాజ్ నగరంలో విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేయగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



2లో

# రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం




- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా
- బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం
- హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని

2లో

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ



### పరిగిలో భూములు లాక్కునే యత్నం

### సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు

### పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్

### శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు.

# కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్

### అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు

### ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి,ప్రభాత సూర్య :** దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు





# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

### బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల

### నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్

**నాగర్ కర్నూల్,ప్రభాత సూర్య :** తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

2లో

# కదం తొక్కిన కరెంట్ కార్మికులు


### హనుమకొండలోని టీజీఎన్పిడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా

### నేటి నుంచి సమ్మె.. ప్రకటించిన ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ

### సమ్మెను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీడీసీఎల్ సీఎండీ

### అమల్లోకి ఎస్మా... ఆరు నెలలపాటు ఎలాంటి సమ్మెలు చేయకుండా నిషేధం

హైదరాబాద్/హనుమకొండ: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, ఆర్టీజన్‌లను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలని, అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్‌లు, బిల్ కలెక్టర్లు, పీస్ రేట్ వర్కర్‌లను ఆర్టీజన్‌లుగా





# తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

### కర్రెగుట్టల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు

### మావోయిస్టు అడ్డాల్ఓ అభివృద్ధి పరుగులు

### రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి


# ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

### 9వ తేదీ నుంచి 29 వరకు అమలు

### కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది.

2లో



# కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా

# ఆరు గ్యారెంటీలు ౮౦౦ రోజులైనా ఏవీ

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు.

పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

ములుగు,ఏప్రిల్7(ఆర్ఎన్ఎ): తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అందజేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లను తొలగిస్తోంది.

# విజయన్, మోడీ మంచి మిత్రులు

మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

## కదం తొక్కిన కరెంట్ కార్మికులు



కన్వర్షన్ చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని టీజీఎన్పిడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్ ఉద్యోగులు, అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్లు, ఇతర కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఎన?పడీసీఎల్ ప్రధాన కార్యాలయం ముందు ప్రధాన రహదారి మొత్తం విద్యుత్ ఉద్యోగులతో నిండిపోయింది. ఈ నెల 8వ తేదీ ఉదయం 9 గంటల నుంచి తాము సమ్మెకు వెళ్లనున్నట్లు ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ నాయకులు ప్రకటించారు. ప్రతి ఆర్టిజన్, అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ వర్కర్, బిల్ కలెక్టర్లు, పీస్ రేట్ వర్కర్లు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనాలని, డివిజన్, సర్కిల్ కార్యాలయాల వద్ద శిబిరాలు ఏర్పాటు చేసి దీక్ష చేపట్టాలని పిలుపునిచ్చారు. సమ్మెకు రెగ్యులర్ ఉద్యోగుల సంఘాల నాయకులు సైతం మద్దతు ప్రకటించారు. అవసరమైతే తాము కూడా సమ్మెలోకి వస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పవర్ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, టీఎస్ఈఈయూ--1104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు, టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.జాన్సన్, తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె శశికుమార్, టీఎస్ఈఈయూ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ రావు, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎస్.సతీష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ సమ్మెకు వెళ్లేలా ప్రభుత్వం పరిస్థితులు కల్పించిందన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కాగా, ఎస్పీడీసీఎల్ పరిధిలో ఈ సమ్మెను అడ్డుకోవడానికి సమ్మెను నిషేధిస్తూ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిశ్రమలో ప్రశాంతవాతావరణం కల్పించడానికి 'ఎస్మా'ను అమలులోకి తీసుకుని వస్తున్నామని, ఆరు నెలలపాటు ఎలాంటి సమ్మెలు చేయకుండా నిషేధం విధిస్తున్నట్లు సీఎండీ వెల్లడించారు. ఆర్టిజన్స్ సమ్మె నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎండీ ఆదేశించారు.

## కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్

(మొదటి పేజీ తరువాయి)

హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

**టెహ్రాన్, ప్రభాత సూర్య :** ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా- ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారుడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు . కాగా, మోజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఇప్పటికి ఇవి కేవలం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమే.

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళు_న్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాల

## గడువుకు ముందే దాడులు

చమురు కేంద్రమైన ఖార్గ్ ద్వీపాన్ని లక్ష్యంగా చేసుకుని పలు దాడులు జరిగాయని ఇరాన్‌కు చెందిన మెహర్ న్యూస్ పేర్కొంది. ఇక ఇరాన్‌లో రైల్వే సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఇరానీయులు రైళ్ల ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అంటే రైళ్లను ఇజ్రాయెల్ టా÷-గ్గ్÷ట్ చేసుకుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ ముందుగా స్టేషన్లు, రైలు సర్వీసులను నిలిపివేసింది. ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియా యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. అంతేకాకుండా పలువురు కీలక నేతలు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఇరాన్ కూడా ప్రతీకార దాడులతో చెలరేగిపోయింది. గల్ఫ్ దేశాలు లక్ష్యంగా క్షిపణులు ప్రయోగించింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది.అయితే హార్ముజ్ జలసంధిని తెరవాలని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. ఒప్పందం చేసుకోకపోతే 48 గంటల్లో ఇరాన్‌ను సర్వ నాశనం చేస్తామని ట్రంప్ బెదిరించారు. అయితే ఒప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్ పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తో పాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టా÷-గ్గ్÷ట్లపైనా అమెరికా-ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది.

# ఈనెల 11న రామన్నపేట లో నిర్వహిస్తున్న ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశంను జయప్రదం చేయండి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



**భువనగిరి, ఏప్రిల్ 07(ప్రభాత సూర్య):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల జయప్రదం కొసం ఈ నెల 11న రామన్నపేటలోని సంఘం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆహ్వాన సంఘం సన్నాక సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, రైతులు, ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలు మే 18,19 తేదీల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన రామన్నపేట మండల కేంద్రంలో జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనేక కూలీ, భూమి పోరాటాలకు కేంద్రంగా ఉన్నదని తెలిపారు. కవులకు , కళాకారులకు, జానపద కళారూపాలకు నిలయంగా ఉన్నదని తెలిపారు. 1936లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం భూమిలేని పేదల కోసం ప్రభుత్వ భూములు పంచాలని అనేక ఉద్యమాలు నిర్వహించి పెద్ద ఎత్తున పేదలకు భూములను పంచిందని అన్నారు. కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని అనేక ఉద్యమాలు నిర్వహించి కూలీ రేట్లు పెంచి కూలీల పక్షాన నిలబడిందన అన్నారు. జీతగాల్ల, పాలేర్ల పక్షాన కూడా నిరంతరం పోరాడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా వలసలను నివారించాలని, అందరికీ పని కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలను, పోరాటాలను, ఉద్యమాలు నిర్వహించి 2005 లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందని తెలిపారు. పోరాటల చరిత్ర కలిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు.

# ఎండిపోయిన వరి పంటకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి

## సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం





**భువనగిరి, ఏప్రిల్ 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఎండిపోయిన వరి పంటకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో దాదాపుగా 30 ఎకరాల్లో వరి పంట ఎండిపోయింది అని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన బొల్లేపల్లి నర్సమ్మ, ఉస్కె సునంద, సర్పంగా ఐలయ్య, గూనుగుంట్ల బాలనర్సింహ, ఇంకా రైతుల పొలాలు ఎండిపోతున్నాయని దానితో పాటుగా కొంత మంది రైతులు చేతికి వచ్చిన వారిని ఖరాబు చేసుకోకుండా ట్యాంకర్లతో నీళ్ళని పెడుతున్నారని, రెండు మూడు రోజుల విదంగా వరుస తడులు పెట్టుకొని వరి పంటను కాపాడుకుంటున్నారని వారు అన్నారు. వ్యవసాయం మీదనే ఆధారపడే రైతుల పంటలు ఎండిపోవడం వలన రైతులు పూర్తిగా నష్ట పోయారని, దాదాపుగా ఎకరానికి 25000 ఖర్చు చేసారని వారు ఆవేదన వ్యక్తం చేసారు.వెంటనే వ్యవసాయ అధికారులు ఎండిపోయిన పొలాలను పరిశీలించి రైతుల వివరాలు సేకరించాలని అధికారులను కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చే విషయంలో వెనకడుగు వేయకుండా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు..

## నర్సరీలను పరిశీలించిన ఎపిడి బాలకృష్ణ

**మిర్యాలగూడ ఏప్రిల్ 7:-( ప్రభాత సూర్య) :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మిర్యాలగూడ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ రుద్రారం లక్ష్మీపురం కొత్తగూడెం గ్రామాలలోని నర్సరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండలు బాగా పెరిగినందున నర్సరీలకు షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని 100శాతం జర్మినేషన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులను ఫీల్డ్ అసిస్టెంట్ లను గ్రామపంచాయతీ సర్పంచ్ల ఆధ్వర్యంలో సమావేశపరిచి ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలలో చేయుటకు కూలీలను చాటింపు ద్వారా తెలియజేసి ప్రతి గ్రామానికి వంద మంది కంటే ఎక్కువగా వచ్చే విధంగా పనులు చేయించాలని ఆదేశించారు.అదేవిధంగా ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదు చేయుటకు ప్రతి 40 మందికి కూలీలకు ఒక మెట్ ను ఎంపిక చేయాలని, మేట్ గా ఉండే వ్యక్తికి కంపల్సరిగా ఒక పెద్ద ఫోన్ ఉపాధి హామీ కార్డు ఉండి గతంలో పనిచేసిన వారికి మాత్రమే నియమించాలని 50శాతం మహిళలకు అవకాశం వ్వాలన్నారు. కార్యక్రమంలో ఎపిఓ లావుడి సూరానాయక్, టీఎ రాజేశ్వరి ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అసిస్టెంట్లు ఉన్నారు.



## జార్జిరెడ్డి వర్ధంతి సభలను ఘనంగా జరుపుదాం!

# ఆలేరులో వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ.....



**ఆలేరు ఏప్రిల్ 7 ప్రభాత సూర్య:** ఉస్మానియా అరుణతార జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలను ఏప్రిల్ 10 నుండి 14 వరకు వాడవాడన జరపాలని పి.డి.ఎస్.యూ. జిల్లా కార్యదర్శి ఆర్.ఉదయ్, పి.వై. ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ. వ్యవస్థాపకులు జార్జిరెడ్డి వర్ధంతి పోస్టర్లను ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ప్రభుత్వ ఐ.టీ.ఐ. కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్, కుమార్ లు మాట్లాడుతూ 70వ దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం విలయ తాండవం చేస్తున్న తరుణంలో, ఉస్మానియా గడ్డపైకి వచ్చిన జార్జిరెడ్డి మనువాద మతోన్మాద గుండాలకు పక్కలో బల్లెం గా మారాడని, ర్యాగింగ్ కి అడ్డు నిలిచి విద్యార్థులని ఐక్యం చేశాడని, పల్లెటూర్ల నుంచి వచ్చే విద్యార్థులను, అణచివేయబడ్డ కులానికి చెందిన విద్యార్థులను కాలేజీలో చదువుకోకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టి మానసిక క్షోభకు గురి చేస్తున్న ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ గూండాలకు జార్జి రెడ్డి ఎదురు నిలబడి ర్యాగింగ్ కి వ్యతిరేకంగా పోరాడాడని, విద్యార్థులను ఏకం చేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థులు పిడిఎస్ అనే విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసి, కాలేజీ హాస్టల్ లోని సమస్యలపై పోరాడాడని, విద్యార్థి సంఘ ఎన్నికల్లో పోటీ చేయించి పిడిఎస్ అభ్యర్థులని గెలిపించాడని, జార్జి రెడ్డి కేవలం ఉస్మానియా యూనివర్సిటీకి పరిమితం కాకుండా హైదరాబాదులోని నిరుపేద కుటుంబాలు నివసించే ప్రాంతాలకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకొని, వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశాడని, క్యూబా వియత్నాం పోరాటాల స్ఫూర్తితో నక్సల్ బరీ ప్రేరణతో విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకొచ్చాడని, జార్జి రెడ్డి బ్రతికుంటే తమ ఆటలు సాగవని భావించిన ఆర్ ఎస్ ఎస్ మనువాద గుండాలు 1972 ఏప్రిల్ 14న అతికిరాతకంగా ఆయన్ని హత్య చేశారని చెప్పారు. దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక కర్షక విద్యార్థి వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని శివ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు షబ్బీర్, అరవింద్, వినయ్, గణేష్, సిద్ధార్థ్, వంశీకృష్ణ, తరుణ్, రాజు, మల్లేష్, శివ, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జి చెన్నారంలో విద్యుత్ ఘాతానికి రెండు గేదెలు మృతి

### ఆవేదన వ్యక్తం చేసిన జిల్లపల్లి అంజయ్య



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ మండలం జి. చెన్నార గ్రామంలో మంగళవారం ఉదయం సుమారుగా ఏడు గంటల సమయంలో జిల్లపల్లి అంజయ్య తండ్రి మల్లయ్య అనువారు రెండు పాడి గేదెలను పశుగ్రాసం కొరకు తమ చేనులోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా గేదెలు గ్రామపంచాయతీ కార్యాలయ అతి సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన ఉన్న గడ్డి మేసే క్రమంలో విద్యుత్ ఘాతానికి లోనై అక్కడికక్కడే రెండు పాడి గేదలు మృతి చెందాయి. పాడి గేదెల రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా రెండు పాడి గేదెల విలువ రెండు లక్షల 50 వేల పైచిలుకు ఉంటుందని, ప్రభుత్వం తక్షణమే విచారించి సహాయం అందించాలని, ట్రాన్స్ఫార్మర్ పై నల్గొండ ఏ ఈ, ఏడి, మరియు ఈ ఈ పలుసార్లు రైతులు పలుసార్లు విజ్ఞప్తి చేయగా నిర్లక్ష్య వైఖరితో గతంలో ఒక పాడి గేదె, మేకలు విద్యుత్ ఘాతానికి గురైనాయి. ఇది మరువక ముందే రెండు పాడు గేదలు ట్రాన్స్ఫార్మ్ కు విద్యుత్ ఘాతానికి గురై మరణించాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి ఘటన పునరుద్ధం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరారు



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

### మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 07,(ప్రభాత సూర్య ):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు చిమిర్యల గ్రామానికి చెందిన దౌల శివకుమార్ కి 28,000 రూపాయలు,గోగుల ధనలక్ష్మి 32,000,చిన్ని జయమ్మ కి 52,000,కొండూరు ఎల్లయ్య కి 60,000 రూపాయలు,ఆరుట్ల కేతమ్మ 38,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని దిలీప్,దౌల నవీన్ కుమార్,ఆరుట్ల కృష్ణ,కేశాని నరేందర్,దండుగుల శ్రీనివాస్,పల్లపు వెంకటేష్,కొండూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం

### కాంగ్రెస్ మండల మీడియా కన్వీనర్-శ్రీరాముల రవి



**సంస్థాన్ నారాయణపూరశీ, ఏప్రిల్ 07(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల వావిళ్లపల్లి గ్రామానికి చెందిన జక్కర్తి యాదమ్మ కి రూ.44,000/-వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు గొప్ప వరమని పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయం వల్ల ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ఇలాంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని, ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందని అన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సేవా కార్యక్రమాలు ఆపే ప్రసక్తేలేదు...

### హోప్ చైర్మన్ కొండ విజయ్కుమార్...



**చందా నగర్ ప్రభాత సూర్య :** తన పై పని గట్టుకుని ఎన్ని కుట్రలు చేసినా తన ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగునే ఉంటాయని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వైహన దారులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన సేవా కార్యక్రమాలను ప్రజల్లో తనకున్న ఖ్యాతిని చూసి జీర్ణించుకోని కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని. వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల్లోని తనకు మరింతగా ఆధరణ పెరుగుతుంది. తమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపడతామని ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ తెలిపారు. వేసవి తాపంలో బాటసారు దాహార్తిని తీర్చేందుకు చలివె ంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్. మల్లేష్, మారం ప్రసాద్. షర్ఫుద్దీన్లతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటూ టీకాలు...

**ఆలేరు ఏప్రిల్ 7 ప్రభాత సూర్య.:** ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో పశు వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గాలి కుంటూ టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఏసి రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ఈ క్యాంపు భాగంగా సుమారు 80 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మైదం రంగయ్య, ఉపసర్పంచ్ కేతావత్ సాయి నాయక్, వార్డు సభ్యులు ఆలేటి నాగార్జున, మరియు రైతులు, హాస్పిటల్ సిబ్బంది స్వామి, రమ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటూ టీకాలు...



**ఆలేరు ఏప్రిల్ 7 ప్రభాత సూర్య.:** ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో పశు వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గాలి కుంటూ టీకాల కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఏసి రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ఈ క్యాంపు భాగంగా సుమారు 80 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మైదం రంగయ్య, ఉపసర్పంచ్ కేతావత్ సాయి నాయక్, వార్డు సభ్యులు ఆలేటి నాగార్జున, మరియు రైతులు, హాస్పిటల్ సిబ్బంది స్వామి, రమ తదితరులు పాల్గొన్నారు.

## మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన. ఎం. డి. ఆర్.ఫౌండేషన్

**పటాన్చెరు, ఏప్రిల్ 7,ప్రభాత సూర్య :** పటాన్చెరు పట్టణంలోని ఒక వర్కింగ్ హాస్టల్‌లో నివాసం ఉంటూ, స్థానిక టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తున్న కర్ల సతీష్ (సుమారు 45 సంవత్సరాలు) అనే వ్యక్తి నిన్న రాత్రి గుండె నొప్పితో అకస్మాత్తుగా కన్నుమూశారు. జీవితం మొత్తం కష్టపడుతూ గడిపిన ఆయనకు, చివరి క్షణాల్లో తనవారు ఎవరూ లేకపోవడం ఎంతో బాధాకరం.ఆధార్ కార్డు ఆధారంగా వరంగల్‌కు చెందినవాడని గుర్తించినప్పటికీ, అతనికి సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో, పటాన్చెరు పోలీసులు వారం రోజులపాటు ఆరా తీశారు. కానీ ఎవరూ ముందుకు రాకపోవడంతో, చివరకు అంత్యక్రియల కోసం. ఎం. డి. ఆర్.ఫౌండేషన్‌ను ఆశ్రయించారు.మనిషికి చివరి వీడ్కోలు కూడా ఎంతో గౌరవప్రదంగా ఉండాలని భావించిన. ఎం. డి. ఆర్. ఫౌండేషన్ సభ్యులు, అతడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి, అన్ని కార్యక్రమాలను నిర్వహించి, గౌరవంతో అంత్యక్రియలు పూర్తి చేశారు.మనుషుల మధ్య సంబంధాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో, ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. తనవారు లేకపోయినా, మనవాళ్లు ఉన్నారు" అని మరోసారి చాటిచెప్పిన ఎం. డి. ఆర్.ఫౌండేషన్ సేవలు అభినందనీయం.ఇలాంటి మహోన్నత సేవ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, సభ్యులు మనోజ్, ఆరిఫ్, ఖాజా సమాజానికి ప్రేరణగా నిలచారు.



# సామాన్యుడికి ధైర్యం ఇచ్చే సమాచార హక్కు చట్టం

### పారదర్శక పాలనకు పౌరుల భాగస్వామ్యం అవసరం.

### రవీంద్ర భారతిలో అవగాహన సదస్సు నిర్వహణ

### సంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సయ్యద్ మాజీద్ అలీ నియామకం.

**పటాన్చెరు, ఏప్రిల్ 7,ప్రభాత సూర్య :** పటాన్‌చెరు: సమాచార హక్కు చట్టం సామాన్యుడికి గొప్ప ధైర్యాన్ని ఇచ్చే సాధనమని సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య స్రవంతి చేతుల మీదుగా మాజీద్ అలీకి నియామక పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాలనలో పారదర్శకత పెరగడానికి సమాచార హక్కు చట్టం కీలకమని ఆయన తెలిపారు. ప్రజలకు జవాబుదారీతనం కలిగిన పాలనలో రహస్యాలకు స్థానం ఉండకూడద న్నారు. పౌరులు పాలనలో భాగస్వాములవ్వడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి పాలనలో స్పష్టత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని సమయానికి అందించడం బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత అధికారులైన ప్రజా సమాచార అధికారులు, సహాయక ప్రజా సమాచార అధికారుల కర్తవ్యాలను వివరించారు.దరఖాస్తు విధానం, ఫీజు చెల్లింపు, సమాచార అందజేత విధి వంటి అంశాలపై కూడా ఆయన వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర సమన్వయకర్త కొంగటి రాజ్ కుమార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్

# నాయకులు మాదిరి పృథ్వి రాజ్

### పటాన్‌చెరు పట్టణ ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చ



**పటాన్చెరు, ఏప్రిల్ 7,ప్రభాత సూర్య :** పటాన్చెరు సిద్దిపేట శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావును బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ నాయకత్వంలో పటాన్‌చెరు పట్టణానికి చెందిన స్థానికులు ఆయన నివాసంలో



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మరియు స్థానిక ప్రజలు పటాన్‌చెరు ప్రాంతానికి సంబంధించిన వివిధ సమస్యలను, అభివృద్ధి అవసరాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల లోపాలు, రహదారి నిర్మాణం, నీటి సరఫరా, పారిశుద్ధ్య పరిస్థితులపై వివరంగా తెలియజేశారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజల అభ్యర్థనలను శ్రద్ధగా విన్న హరీష్ రావు, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగింది. ప్రజల అభిప్రాయాలను గౌరవంగా స్వీకరించడం, వారి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయడం పట్ల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రాంత అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




## నకిలీ తాళాలతో వాహనాల వేట...

### ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడ్డ వ్యక్తి పట్టివేత....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాధాపూర్ పోలీసుల దర్యాప్తులో వరుసగా వాహన దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటు నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.3.50 లక్షల విలువైన 7 దొంగిలించిన బైకులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరూర్‌నగర్, కూకట్‌పల్లి ప్రాంతాలకు చెందిన వరాల మురళీధర్‌రావు అలియాస్ మురళి (44) కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ, ఇళ్ల ముందూ, రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని నకిలీ తాళాలతో లాక్‌లు తెరిచి దొంగతనాలకు పాల్పడేవాడు. మాధాపూర్‌లో చందానాయక్ తండా రోడ్డుపై గస్తీ సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోగా సరైన పత్రాలు చూపించలేకపోవడంతో పాటు పారిపోవడానికి యత్నించగా పట్టుకున్నారు. విచారణలో అతడు పలు కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు అంగీకరించడంతో హైటెక్ సిటీ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో దాచిన 7 బైకులను స్వాధీనం చేసుకున్నారు. మాధాపూర్, సరూర్‌నగర్, కేపీహెచ్‌బీ, మధురానగర్, భోంగిర్ రూరల్, చెర్లపల్లి, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులను పోలీసులు ఛేదించారు. ఇదే వ్యక్తి గతంలో కూడా బేగంపేట్, అబిడ్స్, నిజామాబాద్, కామారెడ్డి, సైఫాబాద్, గాంధీనగర్, భోంగిరి, మియాపూర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో అనేక దొంగతనాలకు పాల్పడిన నేర చరిత్ర కలిగి ఉన్నట్లు వెల్లడైంది. కేసును ఛేదించి నిందితుడిని పట్టుకున్న మాధాపూర్ క్రైమ్ టీమ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

# రాములోరి పెళ్లికి పట్టు వస్త్రాలు అందజేసిన మునుగోడు సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

### వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

### ఘనంగా సన్మానించిన కమిటీ సభ్యులు

**మునుగోడు, ఏప్రిల్ 07 (ప్రభాత సూర్య) :** మునుగోడు మండల పరిధిలోని జమస్తాన్ పల్లిలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో బాగంగా సీతారామ చంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు..మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు అందజేశారు.అర్చకులు అభిలాష్, కార్తీక్ లు కళ్యాణ తంతు నిర్వహించారు..భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణం తిలకించి తలంబ్రాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.. గ్రామ సర్పంచ్ అందుగుల నరసమ్మ యాదయ్య లు పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు..బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలను శాలువాలతో సన్మానించారు..ఉప సర్పంచ్ ముంత మారేష్,మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి,ముంత యాదయ్య,జాజుల స్వామి,శంకర్,ముంత మారేష్, సైదులు,,జాజుల లక్ష్మయ్య,నకిరేకంటి యాదయ్య,ముంత యాదయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తాం పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులతో మంగళవారం నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి శాఖ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటే మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని యూనియన్ నేతలు కోరారు.సమస్య పరిష్కారానికి త్వరలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సమావేశం అవుతామని ఎమ్మెల్యే గాంధీ, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ ఇప్పటికే గతంలో ఎకరా భూమిని కేటాయించిన ఎమ్మెల్యే గాంధీ అందరికీ న్యాయం జరిగేలా మరొక సారి ఈ అంశంలో చొరవ చూపటం, ప్రెస్ అకాడమీ చైర్మన్ తో సమావేశం అవ్వటం శుభ పరిణామం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్, నియోజకవర్గ కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసీన్ తదితరులు పేర్కొన్నారు.శేరిలింగంపల్లి జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చేశీదుకు కృషి చేస్తామని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపుడి గాంధీ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులతో మంగళవారం నగరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి శాఖ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటే మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని యూనియన్ నేతలు కోరారు.సమస్య పరిష్కారానికి త్వరలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సమావేశం అవుతామని ఎమ్మెల్యే గాంధీ, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లు హామీ ఇచ్చారు.జర్నలిస్టుల సంక్షేమం కోరుతూ ఇప్పటికే గతంలో ఎకరా భూమిని కేటాయించిన ఎమ్మెల్యే గాంధీ అందరికీ న్యాయం జరిగేలా మరొక సారి ఈ అంశంలో చొరవ చూపటం, ప్రెస్ అకాడమీ చైర్మన్ తో సమావేశం అవ్వటం శుభ పరిణామం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండా విజయ్ సీనియర్ జర్నలిస్ట్ శ్యామ్, నియోజకవర్గ కోశాధికారి వరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసీన్ తదితరులు పేర్కొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధానికి బ్రేక్ వేయాలి




**నల్గొండ ప్రభాకర్ సూర్య :** అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా నల్లగొండలో శాంతి ర్యాలీ నల్లగొండ : ప్రపంచ దేశాలపై ఆధిపత్యమే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తలపెట్టిన యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఏఐపీఎస్ఓ నాయకులు డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దురాక్రమణ దాడులను ఖండిస్తూ ఏఐపీఎస్ఓ ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో శాంతి ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట వెంకట్ రెడ్డి, అనంతుల శంకరయ్య, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం కేవలం ఇరాన్‌పైనే కాకుండా, గతంలో పాలస్తీనా, చిలీ, లిబియా వంటి దేశాలపై కూడా దాడులు చేసి అక్కడి నాయకులను హత్య చేసిన దారుణ చరిత్ర అమెరికాకు ఉందని పేర్కొన్నారు. యుద్ధాల ప్రభావంతో పెట్రోల్, గ్యాస్‌తో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల జీవితం దుర్భరంగా మారుతోందని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధాన్ని వెంటనే ఆపాలని, ఈ దిశగా భారత ప్రధాని అమెరికాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీకి మద్దతుగా సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేప నరేందర్ రెడ్డి, నేషనల్ షరీఫుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు చీర పంకాజ్ యాదవ్, జమాల్ ఖాద్రి, సిపిఎం నాయకులు పి. నర్సి రెడ్డి, నల్పరాజు సైదులు, ఎంఐఎం నాయకులు రజియుద్దీన్, ముస్లిం మత పెద్ద మౌలానా యాసర్, పాదర్ అలెగ్జాండర్, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపల మదన్ మోహన్, రేఖల భద్రాద్రి, పబ్బు వీరస్వామి, ముంతాజ్ అలీ సంఘీభావం తెలిపారు. శాంతి సంఘం నాయకులు పసల శౌరయ్య, కట్ట అనంత రెడ్డి, బుక్క ఈశ్వరయ్య, ముళ్ల ముత్యాలు, పి. బ్రహ్మచారి, సి.హెచ్. సుధాకర్ రెడ్డి, ఇదురు సాగర్, లెనిన్, కర్నాటి వెంకటేష్,నిమ్మల భీమర్జున్ రెడ్డి దశరథ తదితరులు పాల్గొన్నారు

# గుర్రప్పగూడెంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 07)ప్రతినిధి :** మాడ్గులపల్లి,మండలం రైతులు రభి సీజన్ లో పండిం చిన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతుధరనుఅందించేందుకు గ్రామాలలో ఐకెపి ల ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఓ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ సరోజ పావని, గ్రామపంచాయతీ సర్పంచ్ పందిరి మారయ్య, ఉపసర్పంచ్ పల్నాటి కరుణాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడుఎనుగుల జానకిరెడ్డి,ఏపీఎం మధుసూదన్, లతోకలిసిఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో కూడిన వరి ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వ అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ రమణ, విఓ ప్రెసిడెంట్ పందిరి మంజుల,విఓఏ కొండ్ర లలిత,తోపాటు గ్రామరైతులు హమాలీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో పీహెచ్.డీ. ప్రవేశాలు

GITAM
DEEMED TO BE UNIVERSITY

**పటాన్చెరు, ఏప్రిల్ 7,ప్రభాత సూర్య :** మండలం లోని ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, నిర్వహణ, ఔషధశాస్త్రం, మానవీయ శాస్త్రాలు, న్యాయశాస్త్రంలో పూర్తి కాల కోర్సులు పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం బాహ్య పీహెచ్.డీ. కార్యక్రమం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉన్న మూడు ప్రాంగణాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్.డీ. కార్యక్రమాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ప్రొఫెసర్ రామగోపాల్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, విజ్ఞానం, నిర్వహణ, ఔషధశాస్త్రం, మానవీయ మరియు సామాజిక శాస్త్రాలు, న్యాయశాస్త్రం వంటి విభాగాలలో పూర్తి కాల అభ్యర్థులకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం రూపొందించిన బాహ్య పీహెచ్.డీ. కార్యక్రమం ఇంజనీరింగ్, విజ్ఞానం, ఔషధశాస్త్రం విభాగాలలో అందుబాటులో ఉందని తెలిపారు.సంబంధిత మాస్టర్స్ డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులు, లేదా నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీలో కనీసం 75 శాతం మార్కులు, లేదా ఎం.ఫిల్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రొఫెసర్ రామగోపాల్ తెలిపారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్న చివరి సంవత్సరం పీజీ, యూజీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.గీతం పరిశోధన ప్రవేశ పరీక్ష, దాని తరువాత జరిగే ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయి అర్హత పరీక్షలైన యూజీసీ-నెట్, సీఎస్ఐఆర్-నెట్, గేట్, జీపాట్, ఐసిఏఆర్, డీబీటీ-జేఆర్ఎఫ్ వంటి పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు రాత పరీక్ష నుండి మినహాయింపు ఇచ్చి నేరుగా ఇంటర్వ్యూకు పిలుస్తామని వివరించారు.ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 11, 2026 అని తెలిపారు. ప్రవేశ పరీక్షలు మే 23న (ఆన్‌లైన్‌లో), మే 30న (ప్రత్యక్షంగా) జరుగుతాయని, కార్యక్రమం ఆగస్టు 24, 2026న ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.అర్హత కలిగిన పూర్తి కాల పీహెచ్.డీ. పరిశోధకులకు మూడు సంవత్సరాల వరకు నెలకు రూ.33,000 ఫెలోషిప్‌తో పాటు అధునాతన పరిశోధనా సౌకర్యాలు, సహకారాలు, విద్యా మద్దతు అందిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు గీతం అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 0891-2866411 నంబర్‌ను సంప్రదించవచ్చు లేదా [phdsupport@gitam.edu](mailto:phdsupport@gitam.edu) కు ఇ-మెయిల్ చేయవచ్చు.




# మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** పట్టణంలోని ప్రముఖ డాక్టర్ మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ,వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో, స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తన 25వ వివాహ వార్షికోత్సవాన్ని విద్యార్థుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి సిబ్బంది వరలక్ష్మి సల్మా రాజు రాజేంద్రప్రసాద్ వాసవి క్లబ్ సభ్యులు మిట్టపల్లి వాత్సవ్ సంతోషిని మురారిశెట్టి శంకర్ నందిని పాల్గొన్నారు.

# మిర్యాలగూడ బార్ అసోసియేషన్ 14న జరిగే ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ పూర్తి




**మిర్యాలగూడ ఏప్రిల్ 7:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను ఈ నెల 14న జరిగే ఎన్నికలకు మొదటి రోజు మంగళవారం అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది గౌరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శికి జంగిలి ఎల్లయ్య, కోశాధికారికి రెడ్డిపల్లి సైదులు, క్రిడల కార్యదర్శికి భూక్యా రమేష్, గ్రంధాలయ కార్యదర్శికి రాయరపు భాస్కర్, కార్యవర్గ సభ్య పదవులకు పెండ్యాల నర్సింహారావు, సకినాల వేలాద్రి, బంటు మహేష్ లు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల అధికారి పుట్లూరు పుల్లారెడ్డి, సహాయ ఎన్నికల అధికారులు కుమార్ రెడ్డి సాయికుమార్ యాదవ్, మన్నెం కామేశ్వర్ రెడ్డిలు తెలిపారు. ఈ నెల 8వరకు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చని వారు అన్నారు. ఈ నెల 9న పరిశీలన, 10న ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తారాని తెలిపారు. ఈ నెల 14న ఎన్నిక జరుగుతుందని తెలిపారు. సుమారు 167 సభ్యత్వం ఉన్న నాయవాదులు ఓటు హక్కు వినియోగించు కొనున్నారు.

# రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలంటూ ధర్నా రాస్తారోకో



**మిర్యాలగూడ ఏప్రిల్ 7:-( ప్రభాత సూర్య):** రైతులు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలంటూ రైతులు మంగళవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం వద్ద అద్దంకి-నార్కెట్పల్లి స్టేట్ హై వేపై ఎక్కి ధర్నా రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించింది, కిలోమీటర్ వరకు ఇరువైపులా వాహనాలు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టిన ధరకు కూడ కొనుగోలు చేయకుండా మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి రైతులను నిండా ముంచుతున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వాలంటూ రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ జె.శ్రీనివాస్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు రైస్ మిల్లర్లతో మాట్లాడి న్యాయమైన ధరకు దాన్యం కోనేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

## గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** కోహెడ పండ్ల మార్కెట్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. రైతులను, వ్యాపారులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక కోహెడలోని ఫ్రూట్ మార్కెట్ స్థలం విషయంలో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కొత్తపేటలో ఉన్న గడ్డి అన్నారం ఫోర్ట్ మార్కెట్ ను ట్రాఫిక్, భవిష్యత్ ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ప్రభుత్వం 2012 సంవత్సరంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ పేరు మీద 180 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రి హరీష్ రావుకు మతిమరుపు ఎక్కువైందని, ఇష్టానుసారంగా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారన్నారు. ఏ ఒక్క రైతు వ్యాపారి లేకుండా కోహెడ ఫ్రూట్ మార్కెట్ స్థలంలో మంత్రి హరీష్ రావు సమావేశాలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అప్పట్లో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అకారణంగా మార్కెట్ను కోహెడకు తరలిస్తూ రైతులను, వ్యాపారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది అన్నారు. మాజీ మంత్రులు హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాత్రికి రాత్రే చిన్నాభిన్నాచితక వ్యాపారులను, రైతులను ఏ జీవో ప్రకారం తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తమ నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డిపై అవాకులు చవాకులు మాట్లాడితే సహించే ప్రసక్తే లేదన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి, ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ పార్టీ నిలువునా దోచుకుందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు సమావేశాలు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కోహెడ మార్కెట్ స్థలంలో టిఆర్ఎస్ పార్టీ సుమారు 5 కోట్లతో షెడ్లను నిర్మిస్తే 80 కిలోమీటర్ల మీరా వచ్చిన గాలివానకు షెడ్లు మొత్తం చిందరవందరగా పడి రైతులు, వ్యాపారులు వ్యాపారాలు చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. షెడ్ల నిర్మాణం పేరుతో స్థానిక ఎమ్మెల్యే, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ దోచుకు తిన్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో మట్టి అమ్ముకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకుల అబద్దపు, అసత్య ప్రచారాలను ప్రజల నమ్మవద్దని సూచించారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్ మార్కెట్ ను నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని, త్వరలో సీఎం చేతుల మీదుగా ఫ్రూట్ మార్కెట్ పనులను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కరాచారి, సభ్యులు మధుసూదన్ రావు, నాయకులు జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మీ అంజయ్య, వెంకటేశ్వర్ గుప్తా, ఇబ్రహీం, మేగావత్ గణేష్ నాయక్, జంగి రెడ్డి, రఘుపతి రెడ్డి, నవరాజు, మచందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అజారుద్దీన్, మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్..

ఆలేరు ఏప్రిల్ 7 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్నీ అందించారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు.

## ఆదిభట్లలో ఆత్మహత్య యత్నం...

### పోలీసుల చాకచక్యంతో తప్పిన ప్రాణాపాయం..







**ప్రభాత సూర్య, ఇబ్రహీంపట్నం :** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పరిధిలో మంగళవారం జరిగిన ఆత్మహత్య యత్నం ఘటన స్థానికంగా కలకలం రేపింది. అయితే, పోలీసులు సమయానికి స్పందించడంతో ఒక నిండు ప్రాణం కాపాడబడింది. వివరాల్లోకి వెళ్తే... పెట్రోల్ మొబైల్ వాహనానికి 100 నంబర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఒక వ్యక్తి ఆత్మహత్యకు యత్నిస్తున్నాడని, అతని పేరు రవిరాజ్ అని తెలిపి వెంటనే రక్షించాలని కాల్ చేసిన వ్యక్తి కోరాడు. దీనిపై వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ బి. బాలరాజు, డ్రైవర్ ఏఆర్పీసీ రాజేందర్ ఘటనపై చర్యలు ప్రారంభించారు. కాల్ చేసిన వ్యక్తి భార్య ఫోన్ ద్వారా ఆత్మహత్యకు యత్నిస్తున్న రవిరాజ్‌తో మాట్లాడే ప్రయత్నం చేసినా, అతను తన స్థానం తెలియజేయడానికి నిరాకరించాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు సీఐ రవికుమార్, ఎస్ఐ డి. వెంకటేష్‌లకు తెలియజేయగా, వారు టెక్నాలజీ సహాయంతో అతని లైవ్ లొకేషన్ ట్రేస్ చేశారు. ఆ సమాచారం ఆధారంగా పోలీసులు ఇబ్రహీంపట్నం పరిధిలోని సాయిగూడెం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ రవిరాజ్ అపస్మారక స్థితిలో కనిపించడంతో, పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ పోలీసులు వెంటనే అతన్ని పెట్రోల్ వాహనంలో తీసుకుని సమీప అంబులెన్స్‌కు తరలించారు. అనంతరం చికిత్స కోసం ఏవీఎస్ హాస్పిటల్‌కు పంపించారు. పోలీసులు అతనితో మాట్లాడి, కుటుంబ సభ్యులను కూడా ఆసుపత్రికి రప్పించారు. ప్రస్తుతం రవిరాజ్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. సమయానికి స్పందించి ప్రాణాన్ని కాపాడిన ఆదిభట్ల పెట్రోల్ మొబైల్ సిబ్బందిని సీఐ రవికుమార్ అభినందించారు.

## మిల్లర్స్ ధాన్యానికి మద్దతు ధర ఇవ్వటంతో పాటు రైతుల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలి





**మిర్యాలగూడ, ఏప్రిల్ 7:-( ప్రభాత సూర్య) :** ధాన్యం కొనుగోలు ప్రారభించిన రైస్ మిల్లర్స్ సోమవారం సాయంత్రం రైతులకు, రైస్ మిల్లర్స్ మధ్య జరిగిన వాగ్వాదం, ఘర్షణ వలన ధాన్యం కొనుగోలు నిలిపివేసి నిరసన చేపట్టిన రైస్ మిల్లర్స్ తో మంగళవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేష్, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు లు ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని అదేశించారు. అలాగే రైతులకు మద్దతు ధర ఇవ్వడంతో పాటురైతులతో మిల్లర్స్ కూడ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. వెంటనే స్పందించిన మిల్లర్స్ ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరీ, గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



### 6వ వార్డు లో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

## మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్..

**ఆలేరు, ఏప్రిల్ 7 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో భాగంగా 6 వ వార్డు లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో శారజిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి, డాక్టర్ సాయి తేజ (ఎంఎల్‌హెచ్‌పి), డాక్టర్ సరిత తమ వైద్య బృందంతో కలిసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా స్థానికులకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటువంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్ :. సూర్య ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తెలంగాణలో బీజేపీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు చేరవేసి, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



### ఆర్టీసీ పరిరక్షణ దినం: కార్మికుల గళమెత్తింపు -- డిమాండ్ల సాధనకు పిలుపు

**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** ఆర్టీసీ సంస్థను, దాని ఆస్తులను పరిరక్షించాలని టీజీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రాజేంద్రనగర్ బస్సు డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఘనంగా ఆర్టీసీ పరిరక్షణ దినం ను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు తమ డిమాండ్లతో కూడిన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ డిపో కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. కృష్ణ మాట్లాడు తూ ఆర్టీసీని బలోపేతం చేయడం, సంస్థ ఆస్తులను కాపాడడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. బస్ భవన్‌లోని ఏ-బ్లాక్‌పై జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, ఉమ్మడి ఆస్తులపై తీసుకున్న నిర్ణయాలను పారదర్శకంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ బస్సుల అమలులో ప్రైవేటుకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఆర్టీసీకే అవకాశాలు కల్పించాలని సూచించారు. కార్మికులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలన్న ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ముఖ్యంగా డ్రైవర్లు, మెకానిక్‌ల బదిలీలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ట్రాన్స్‌ఫర్స్, రీ-కేటగిరైజేషన్ చర్యలను నిలిపివేసి, కార్మికులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం ఇచ్చినా డ్యూటీకి రాకపోతే అబ్సెంట్‌గా చూపించి ఆర్థికంగా నష్టపరుస్తున్నారని విమర్శించారు. ప్రతి నెల మస్టర్‌లో కనీసం రెండు సెలవులు మంజూరు చేయాలని, కార్మికులపై జరుగుతున్న వేధింపులను వెంటనే ఆపాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కోశాధికారి జి. రవికుమార్, అగ్రయ్య, కమలేష్, కృష్ణ, శ్రీనివాస్, వాజిద్ భాయ్, జంగయ్య, ఎన్.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు....



## ఘనంగా బిఆర్ఎస్ కార్మిక విభాగం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అంబాటి అర్జున్ జన్మదిన వేడుకలు

**ప్రభాత సూర్య నర్సాపూర్ ఏప్రిల్ 07:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, బిఆర్ఎస్ కార్మిక విభాగం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి అర్జున్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుంచి అభిమానులు కార్యకర్తలు అంబాటి అర్జున్ నివాసానికి చేరుకుని పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఆయన పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అంబటి అర్జున్ మాట్లాడుతూ తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి తాను ఎప్పటికీ కట్టుబడి పని చేస్తానని తెలిపారు. నా జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## ఉచిత గాలి కుంటూ టీకాలు...





**ఆలేరు ఏప్రిల్ 7 ప్రభాత సూర్య :** మోటకొండూర్ మండలంలోని పెద్దబావి చాకంపల్లి గ్రామంలో సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ఆధ్వర్యంలో గాలి కుంటూ వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో సుమారుగా 370 పశువులకి గాలికుంటు టీకాలు వేయడం మరియు భారత్ పశుదన్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేర్పుల రజిత శ్రీరాములు వార్డు సభ్యులు, మండల పశు వైద్యాధికారి పి శ్రీకాంత్ , వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆస్తి పన్ను బకాయిదారులు ఐదు శాతం మినహాయింపు తో చెల్లించే అవకాశం



**మిర్యాలగూడ , ఏప్రిల్ 7:-** (ప్రభాత సూర్య) పట్టణ వ్యాపార, వాణిజ్య, గృహ యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను 5 శాతం మినహాయింపుతో చెల్లించే అవకాశం కల్పించిందని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమీషనర్ జి. శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో కోరారు. వెంటనే ఆయా ప్రాంత బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్లకు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కౌంటర్లలో లేదా హెచ్టీపీపీ ://సీడీఎం .సిజిజి .గోవ్ .ఇన్ /సీడీఎంఎ ఎఆర్జి ఎస్ /సీడీఎంఎ బిపీజీ /జిఇటీపి టీడీటెయిల్స్ లాగిన్ ద్వారా చెల్లించి పన్ను పై 5శాతం రాయితీ మినహాయింపు పొందాలన్నారు. ఈ అవకాశం ఏప్రిల్ 30వరకు మాత్రమే అవకాశముందని సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

## కాకతీయ ఓఎస్‌డిగా వెంకట్రామ్ రెడ్డి

వరంగల్,ఏప్రిల్7: కాకతీయ విశ్వవిద్యాలయ ఆఫీసర్ అన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా, భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి నియమితులయ్యారు. ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి టీజీఎడ్‌సెట్ కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

# ఏసీబీ వలలో అగ్రికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్

### లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన మంతటి గోవర్ధన్

### ఎల్బీనగర్ లోని నివాసంలో కొనసాగుతున్న సోదాలు

**గండిపేట్ : సూర్యా ప్రతినిధి:** అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరో అవినీతి తిమింగలాన్ని పట్టుకున్నారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న మంతటి గోవర్ధన్ లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఫెర్టిలైజర్ (ఎరువుల) లైసెన్స్ ఇప్పించాలనే సాకుతో గోవర్ధన్ ఒక వ్యక్తి నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, వారు పక్కా ప్రణాళికతో పట్టుబట్టారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని తన కార్యాలయంలో బాధితుడి నుండి నగదు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గంగసని శ్రీధర్ నేతృత్వంలోని బృందం ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. గోవర్ధన్ పట్టుబడిన వెంటనే అధికారులు ఆయనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అటు రాజేంద్రనగర్ లోని కార్యాలయంతో పాటు, ఇటు ఎల్బీనగర్ లోని ఆయన నివాసంలోనూ ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నాయి. ఇంట్లో ఉన్న కీలక పత్రాలను, ఆస్తుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లైసెన్సుల పేరిట సామాన్యులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. గోవర్ధన్ పై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం రిమాండ్ కు తరలించనున్నట్లు సమాచారం. ఈ దాడితో యూనివర్సిటీ వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.



# రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా

### ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు

### హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఏప్రిల్7: పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుం దని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని



నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అజాగ్రత్తగా డ్రైవ్ చేయవద్దు

### ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### రోడ్ సేఫ్టీపై డిజిపి శివధర్ రెడ్డి

ములుగు,: అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను



డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. తీవ్రవాద ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.


# ప్రైవేట్ స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

### పదిమంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

ఖమ్మం,ఏప్రిల్7: ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఓ ప్రైవేటు పాఠశాల బస్సును వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 20 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 10 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ ప్రాణాపాయం తప్పడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన విద్యార్థులను బస్సు నుంచి బయటకు తీశారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వేగంగా సహాయక చర్యలు చేపట్టారు. విద్యార్థులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలానికి చేరుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, లారీని స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు. పాఠశాల వాహనాల డ్రైవర్లు , భారీ వాహనాల డ్రైవర్లు రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

న్యూఢిల్లీ,ఏప్రిల్: ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది.




## భారత్‌లో ఒరాకిల్ 12,000 మందికి ఉద్వాసన
### ప్రపంచవ్యాప్తంగా 30,000 ఉద్యోగాల కోత

న్యూఢిల్లీ: యూఎస్ ఐటీ దిగ్గజం ఒరాకిల్ తాజాగా దేశీయంగా విధులు నిర్వహిస్తున్న 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. ఈ బాటలో ప్రపంచవ్యాప్తంగా 30,000 ఉద్యోగాలకు కోత పెట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. వచ్చే నెలలో మరింత మందిని ఉద్యోగాల నుంచి తప్పించనున్నట్లు సమాచారం. దేశీయంగా కంపెనీలో సుమారు 30,000 మంది పనిచేస్తున్నారు. అయితే ఈ అంశాలపై స్పందించేందుకు ఒరాకిల్ నిరాకరించడం గమనార్హం! సిబ్బందికి ఈమెయిల్ ద్వారా ఉద్యోగ కోత వివరాలను ఒరాకిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. కనీసం ఏడాదిపాటు సేవలందించిన ఉద్యోగులకు 15 రోజుల వేతనంసహా.. లీవ్ ఎన్‌క్యాబమెంట్, అర్హతగలవారికి గ్రాట్యుటీ తదితర ప్రయోజనాలు ఆఫర్ చేస్తోంది.

## బంగారం ధరలు.. ఊహకందని మార్పులు!



ఇటీవల కాలంలో బంగారం ధరలు గంటల వ్యవధిలోనే ఊహకందని విధంగా మారిపోతున్నాయి. ఉదయం ఒక రేటు ఉంటే.. సాయంత్రానికి మరో రేటు ఉంది. ఈ రోజు కూడా ఇదే బాటలు గోల్డ్ రేటు అడుగులు వేసింది. ఈ కథనంలో దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరలు ఎలా ఉన్నాయో వివరంగా తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 136850 రూపాయల వద్ద ఉన్న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర, సాయంత్రానికి 137050 రూపాయల వద్దకు చేరింది. అంటే ఉదయం నుంచి సాయంత్రానికి ధర రూ.200 పెరిగింది. 24 క్యారెట్ల ధర రూ. 149290 నుంచి 149510 రూపాయల వద్దకు చేరింది. ఇదే ధరలు బెంగళూరు, ముంబై నగరాల్లో కూడా కొనసాగుతాయి. ఢిల్లీలో కూడా ధరలు పెరిగాయి. 24 క్యారెట్ల ధర 10 గ్రాముల బంగారం ధర 149660 రూపాయల వద్దకు చేరగా.. 22 క్యారెట్ల తులం గోల్డ్ రేటు 137200 రూపాయాల వద్దకు చేరింది. ఈ రేట్లు ఉదయానికి, సాయంత్రానికి చాలా తేడా ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అయితే.. చెన్నై నగరంలో మాత్రం బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కాబట్టి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు 136700 రూపాయల వద్ద, 24 క్యారెట్ల తులం పసిడి ధర 149130 రూపాయల వద్ద ఉంది. కేజీ వెండి ధర రూ.250000 వద్ద ఉంది. ఈ రోజు (మంగళవారం) కేజీ సిల్వర్ రేటు రూ.5000 తగ్గడంతో రూ.2.5 లక్షల వద్ద నిలిచింది. అయితే ఢిల్లీలో వెండి రేటు రూ.5000 పెరిగింది. దీంతో అక్కడ కేజీ సిల్వర్ ధర రూ.2.5 లక్షల వద్ద ఉంది.

## పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు ఇలా..

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, పీపీఎఫ్ సహా చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్రం వరుసగా ఎనిమిదో త్రైమాసికంలోనూ యథాతథంగా కొనసాగించనుంది. 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించి ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు వివిధ స్మాల్ సేవింగ్స్ స్కీములపై వడ్డీ రేట్లలో మార్పులేమీ ఉండవని ఆర్థిక శాఖ సోమవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ప్రకారం సుకన్య సమృద్ధి స్కీముపై 8.2 శాతంగా, మూడేళ్ల టర్మ్ డిపాజిట్లపై 7.1 శాతంగా, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), పోస్టాఫీస్ సేవింగ్స్ డిపాజిట్ స్కీములపై వరుసగా 7.1 శాతం, 4 శాతంగా వడ్డీ రేట్లు ఉంటాయి. కిసాన్ వికాస పత్రాలపై 7.5 శాతం, ఎన్‌ఎస్‌సీలపై 7.7 శాతం, మంత్లీ ఇన్‌కం స్కీముపై 7.4 శాతంగా వడ్డీ రేటు కొనసాగుతుంది. కేంద్రం చివరిసారిగా 2023--24 నాలుగో త్రైమాసికంలో కొన్ని పథకాల రేట్లను మార్చింది.

# కోహెడ పండ్ల మార్కెట్‌పై దుష్ప్రచారం: చిలుక మధు

### రైతులు, వ్యాపారులను మోసం చేసింది బీఆర్ఎస్ పాలననే ఆరోపణ



**ప్రభాత సూర్య, ఇబ్రహీంపట్నం :** కోహెడ పండ్ల మార్కెట్ విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మార్కెట్ విషయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు రైతులు, వ్యాపారులను మోసం చేసిన చరిత్ర ఉందని ఆయన ఆరోపించారు. మంగళవారం తొర్రూరులోని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోహెడ మార్కెట్ అంశంపై హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఈర్ష్యతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోహెడలో పండ్ల మార్కెట్ అభివృద్ధికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 178.09 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. అయితే, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి పురోగతి సాధించలేదని ఆరోపించారు. కొత్తపేటలో ఉన్న పండ్ల మార్కెట్‌ను కరోనా పేరుతో 2020లో ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా రాత్రికి రాత్రే తరలించారని విమర్శించారు. కోహెడలో తాత్కాలికంగా టెంట్లతో ఏర్పాటు చేసిన మార్కెట్ ఒక్క గాలివానకే కొట్టుకుపోయిందని అన్నారు. అనంతరం 2021లో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్క్‌కు తరలించారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 178.09 ఎకరాల భూమిని ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల కోసం టీజీఐఐసీకి అప్పగించామని, దీనిలో ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. అదనంగా సర్వే నంబర్ 169/1లో సుమారు 239 ఎకరాలను కోహెడ మార్కెట్ కోసం కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ రెండు స్థలాల్లో ఒకటి హోల్‌సేల్ మార్కెట్‌గా, మరొకటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఎగుమతి-దిగుమతులకు అనువైన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. హరీశ్ రావు ఇతర సంస్థలకు భూములు కేటాయిస్తున్నారని చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలు కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కాకుండా, రైతులు మరియు మార్కెట్ వ్యాపారులతో బహిరంగంగా చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. రైతుల భూములకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి, సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, గణేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్స్, ఏసీ రేట్లకు రెక్కలు

### రూ.20 వేలకు చేరనున్న ఎంట్రీ లెవెల్ 5జీ ఫోన్ ధర

### రూ. 40 వేలకు 3 స్టార్ 1.5 టన్ను ఏసీలు

### ముడి వస్తువుల వ్యయాల పెరుగుదల, రూపాయి పతనం కారణం




ముడి వస్తువుల వ్యయాల పెరుగుదల, రూపాయి విలువ క్షీణిస్తుండటం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల్లాంటి ప్రతికూల పరిస్థితులతో మొబైల్స్, టీవీల నుంచి ఎయిర్ కండీషనర్ల వరకు అన్నింటి రేట్లకు రెక్కలొస్తున్నాయి. గత నవంబర్--డిసెంబర్ నుంచి స్మార్ట్‌ఫోన్లు, టీవీల రేట్లు ప్రతి 30--60 రోజులకోసారి పెరుగుతూనే ఉన్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సాధారణంగా ఉత్పత్తి పరిమాణం పెరిగే కొద్దీ, ముడి వస్తువుల వ్యయాలు తగ్గి కంపెనీలు చౌకగా ఉత్పత్తులను అందించేందుకు ప్రయత్నిస్తాయి. ఒకవేళ కొన్నాళ్లు పరిస్థితి అటూ ఇటూ అయినా అమ్మకాలను పోగొట్టుకోవడానికి ఇష్టపడక, అదనపు భారమేదైనా పడితే తామే భరించి, రేట్లను పెంచకుండా జాగ్రత్త పడుతుంటాయి. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో భారాన్ని వినియోగదారులకి బదలాయిస్తున్నాయి. దీనితో ఎంట్రీ లెవెల్ టీవీలు, స్మార్ట్‌ఫోన్ల ధరలు తిరిగి 6--8 ఏళ్ల క్రితం నాటి స్థాయికి చేరుకుంటున్నాయి. వేసవి వడగాలి..: ఏసీల్లో పెద్ద ఎత్తున అమ్ముడయ్యే కేటగిరీ ఉత్పత్తులు, ఫ్రిజ్‌లు,, వాషింగ్ మెషిన్ల ధరలు కూడా ఈ నెల నుంచి భారీగా పెరుగుతున్నాయి. తొలిసారిగా కొనుక్కునే వారు ఎక్కువగా మొగ్గు చూపే 3 స్టార్ 1.5 టన్ను ఏసీల రేట్లు గతేడాది వేసవిలో సుమారు రూ. 32,000--34,000గా ఉండగా ఈ ఏప్రిల్‌లో రూ. 37,000--40,000కు పెరగనున్నాయి. కమోడిటీల ధరలు పెరగడం, కొత్త ప్రమాణాల అమలు కారణంగా ఏసీల రేట్లు 12 శాతం వరకు పెరగనున్నట్లు బ్లూస్టార్ గ్రూప్ ప్రెసిడెంట్ మోహిత్ సూద్ ఇటీవలే వెల్లడించారు. ఏప్రిల్ నుంచి ఈ పెంపు అమల్లోకి రానున్నట్లు వివరించారు. మరోవైపు, ఎంట్రీ లెవెల్ 5జీ స్మార్ట్‌ఫోన్ల రేట్లు దీపావళి సమయంలో రూ. 10,000 లోపు ఉండగా, ప్రస్తుతం 13,000--14,000కి చేరాయి. కొన్ని బ్రాండ్స్ అయితే రాబోయే 2--3 నెలల్లో ఈ ఫోన్ల రేట్లు రూ. 20,000కి కూడా చేరొచ్చని చెబుతున్నాయి. 32 అంగుళాల స్మార్ట్ టీవీ రేటు గతేడాది రూ. 6,500 స్థాయిలో ఉంటే, ఇప్పుడు రూ. 8,500గా ఉందని, మే నాటికి రూ. 10,000కు చేరొచ్చనేది పరిశ్రమ వర్గాలు మాట. వివో, ఒప్పో, శాంసంగ్, షావోమీలాంటి బ్రాండ్లు కొన్ని స్మార్ట్‌ఫోన్ల రేట్లను 10 శాతం వరకు పెంచనున్నట్లు సంకేతాలిచి?చనట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. మెమొరీ చిప్‌ల రేట్లు గత 5--6 నెలలుగా పెరగడం, గల్ఫ్ యుద్ధంతో పాటు రూపాయి బలహీనపడటమనేది కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వివరించాయి.

**సెకండ్ హ్యాండ్ ఫోన్స్ వైపు చూపు..**

సాధారణంగా త్రైమాసికాలవారీగా రేట్లను తగ్గించడం, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు ప్రకటించడం ద్వారా కస్టమర్లను ఆకర్షించేందుకు, తమ ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకునేందుకు కంపెనీలు ప్రయత్నిస్తుంటాయి. కానీ ప్రస్తుతం అలాంటివేమీ లేకపోగా రేట్లు మరో పది శాతం వరకు పెరగనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనితో డిమాండ్‌పైనా ప్రభావం పడుతోంది. కొత్త ఫోన్లకు బదులు సెకండ్ హ్యాండ్, రీఫర్బిబ?డ ఫోన్ల వైపు కొందరు కొనుగోలుదారులు మొగ్గు చూపుతుండగా, మరికొందరు పూర్తిగా కొనుగోలు నిర్ణయాన్నే వాయిదా వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రూ. 20,000 వరకు ఖరీదు చేసే ఫోన్లపై జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించాలంటూ ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేసేందుకు మొబైల్ రిటైలర్ల సంఘం సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది 18 శాతంగా ఉంది.

## కారు కొనాలంటే.. అదనపు భారం!



కొత్త కారు కొనాలనుకునే ప్లాన్ చేస్తున్నారా?, అయితే ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో మీరు కొంత ఎక్కువ డబ్బు వెచ్చించాల్సి ఉంటుంది. దీనికి కారణం ఆటోమొబైల్ కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలను పెంచడమే. టాటా మోటార్స్ నుంచి.. బీఎండబ్ల్యూ, మెర్సిడెస్-బెంజ్, ఎంజీ మోటార్, హోండా మోటార్స్ వంటి పలు ప్రధాన ఆటోమొబైల్ తయారీ సంస్థలు ఏప్రిల్ 1 నుంచి ధరల పెంపును ప్రకటించాయి. బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్ వంటి లగ్జరీ బ్రాండ్‌లు ధరలను సుమారు 2 శాతం మేర పెంచనున్నాయి. మరోవైపు. టాటా మోటార్స్ టియాగో, నెక్సాన్, సఫారీ వంటి జనాదరణ పొందిన మోడళ్ల ధరలను రూ.13,000 వరకు పెంచుతోంది. ధరల పెరుగుదలకు ప్రధాన కారణం.. పెరుగుతున్న ఖర్చులు, బలహీనపడుతున్న రూపాయి, అధిక ముడిసరుకుల ధరలు, పెరిగిన రవాణా ఖర్చులు అని సంస్థలు వెల్లడిస్తున్నాయి.

## జేబులో జ్యూసర్.. బాటిల్ బ్యాగ్: ఇవిగో సమ్మర్ గ్యాడ్జెట్స్





ఆఫీసులో ఉన్నప్పుడైనా లేదా జిమ్ పూర్తి చేసొచ్చినా, బయట దొరికే షుగర్ డ్రింక్స్ తాగి విసిగిపోయారా? ఎక్కడున్నా సరే 'ఫ్రెష్'గా జ్యూస్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇందుకోసమే వచ్చేసింది ఈ రీచార్జబుల్ పోర్టబుల్ జ్యూసర్! ఇది మామూలు మిక్సీ కాదు, మీరు ఎక్కడికి వెళ్లినా వెంట తీసుకెళ్లగలిగే ఒక మినీ మ్యాజిక్ బాటిల్! పైగా దీనికి వైర్లు లేదా ప్లగ్ పాయింట్లతో పనిలేదు. ఇందులో ఉన్న పవర్‌ఫుల్ బ్యాటరీని మీ మొబైల్ చార్జర్ లేదా పవర్ బ్యాంక్‌తో చార్జ్ చేసుకుంటే చాలు. ప్రయాణాల్లో ఉన్నా, క్యాంపింగ్‌లో ఉన్నా సెకన్లలో తాజా ఫ్రూట్ జ్యూస్‌లు, స్మూతీలు రెడీ అయిపోతాయి. జ్యూసర్ లీక్--ప్రూఫ్ డిజైన్‌తో వస్తుంది, కాబట్టి మీ బ్యాగ్‌లో పెట్టుకున్నా చిందుతుందనే భయం ఉండదు. ధర రూ. 570 మాత్రమే!

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.